రంగవల్లులు..భోగిమంటలు

తెలుగు యూనివర్సిటీ, జనవరి 13 : భోగి పండుగను నగరవాసులు తెల్లవారుజామునుండే ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఇంటిముందు కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహించిన ప్రజలు ఆనందోత్సాహాలతో భోగిమంటల మధ్య చలిని సైతం లెక్కచేయకుండా సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. ఇంటిలో ఉండే దారిద్యదేవతను తరిమి తమ కష్టాలను, బాధలను తొలగించి జీవితాలలో వెలుగులు ప్రసాదించేల ప్రకృతిని వేడుకుంటూ ఘనంగా పిల్లాపాపలతో ఆనందకర వాతావరణంలో జరుపుకున్నారు. అగ్నిదేవుడిని ఆరాధిస్తూ మానసిక, శారీరక ఆరోగ్యాన్ని ప్రసాదించి తాము చేయబోయే పనులలో విజయాలు చేకూరాలని అగ్ని దేవుడిని ఆరాధిస్తూ ఘనంగా భోగి మంటల మధ్య గడిపారు.

లక్ష్మారెడ్డిపాలెం కాలనీలో భోగిమంటలు వేసి పండుగను జరుపుకుంటున్న స్థానికులు

అంబర్‌పేట : సరదాల సంక్రాంతి వచ్చేసింది.. భోగిమంటలు.. ముగ్గులు, గొబ్బెమ్మలు... ఎటు చూసినా సందడే.. తెలుగువారికే పెద్ద ఉత్సవమైన సంక్రాంతి సోమవారం భోగితో ప్రారంభమైంది. మంగళ, బుధవారాలు కూడా ఈ పండుగను పెద్ద ఎత్తున జరుపుకునేందుకు ప్రణాళికలు వేసుకున్నారు. సోమవారం అంబర్‌పేట నియోజకవర్గంలోని అంబర్‌పేట, బాగ్‌అంబర్‌పేట, గోల్నాక, నల్లకుంట, కాచిగూడ ప్రాంతాలలో పండుగ వాతావరణం జోరుగా కనిపించింది. భోగీ పండుగను పురస్కరించుకొని తెల్లవారు జామునుంచే మహిళలు ఇంటి ముందు రంగురంగుల రంగవళ్లులను వాల్చారు. ఏ బస్తీ చూసినా ముగ్గులే కనిపించాయి. పలువురు రాజకీయ నాయకులు తమ అనుచరులు, కార్యకర్తలకు, ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ముగ్గులు వేయడానికి రంగులు కొనుగోలు చేస్తున్న మహిళలు

గాలిపటాలు కొనుగోలు చేస్తున్న యువత

కుంభమేళాకు సంగం మఠాధిపతి

ఉత్తర్ ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాకు సోమవారం తెల్లవారుజామున కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ సంగం రామచంద్రజీ మఠం అధిపతి రాహుల్‌దాస్ బాబా బయలు దేరి వెళ్లారు. ఈ సందర్భంగా రాహుల్ దాస్ బాబాకు స్థానిక నాయకులు లింగారెడ్డి, రవీందర్‌రెడ్డి, భరత్‌రావు తదితరలు వీడ్కోలు పలికారు.

– మెహిదీపట్నం, జనవరి 13

18న శిల్ప కళావేదికలో భయాన్

తెలుగు యూనివర్సిటీ, జనవరి 13 : గజల్స్ కథక్‌ల అరుదైన కలయికతో కూడిన ప్రదర్శన జనవరి 18న సాయంత్రం 7గంటలకు భయాన్-ఏ-గాలిబ్ శీర్షికతో కల్యాణ్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ట్రస్టు సీఈఓ డాక్టర్ కౌస్తుభ్ ధమాల్ వెల్లడించారు. రెడ్‌హిల్స్‌లో గల ప్యాప్సీలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో షో నిర్మాత సుధాంశు మణితో కలిసి కౌస్తుబ్ ధమాల్ వివరాలను వెల్లడించారు. కొత్త తరానికి సంగీత కచేరీల ద్వారా గజల్స్‌ను చేరువచేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ వేదికగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మనోహరమైన గజల్ పద్యాలు మంత్రముగ్ధులను చేసే కథక్ నృత్యంతో ఉర్దూ సాహిత్యంలో అత్యంత ప్రసిద్ధ వ్యక్తుల కవిత్వం ఈ ప్రదర్శనలో జీవం పోసుకుని ఆహూతులను అలరించనుందని వివరించారు. సీనియర్ సిటిజన్స్‌కు ప్రవేశం ఉచితమని తెలిపారు. ఇతరులకు నామమాత్రపు రుసుముతో ప్రవేశం కలిపిస్తున్నట్లు, టికెట్ల కోసం ఆన్‌లైన్‌లో www.bookmyshow.com లో బుక్ చేసుకోవచ్చని సూచించారు.

దుప్పట్లు పంపిణీ

జీహెచ్‌ఎంసీ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేసిన గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షుడు దేవరవంశీ

కార్వాన్, జనవరి 13 : గుడిమల్కాపూర్ డివిజన్ దివంగత కార్పొరేటర్ దేవర కరుణాకర్ ద్వితీయ వర్ధంతిని ఆయన కుమారుడు, గుడిమల్కాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు దేవర వంశీ అధ్వర్యంలో సోమవారం తాళ్లగడ్డలోని రాజలింగయ్య కబడ్డీ స్టేడియం వద్ద నిర్వహించారు. జీహెచ్‌ఎంసీ పారిశ్యధ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేసి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవర కరుణాకర్ చిత్రపటానికి నివాళులర్పించారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై దేవర కరుణాకర్‌ను గుర్తు చేసుకొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

ఆలిండియా హ్యూమన్‌రైట్స్ గ్రేటర్ అధ్యక్షుడిగా మధుసూదన్‌గౌడ్

నియామక పత్రాన్ని అందజేస్తున్న రాజాబరిగా

కాచిగూడ, జనవరి 13: వివిధ సేవా రంగాల్లో విశేషంగా కృషి చేసిన సందగల్లా మధుసూదన్‌గౌడ్‌ను ఆల్ ఇండియా హ్యూమన్‌రైట్స్ ఆర్గనైజేషన్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నియమించారు. జాతీయ హ్యూమన్‌రైట్స్ ఆర్గనైజేషన్ చైర్మన్ రాజాబరిగా, అధ్యక్షుడు అయ్యప్ప అరుణాచలం, తెలంగాణ అధ్యక్షురాలు శ్రీలత మధుసూదన్‌గౌడ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. సోమవారం కాచిగూడలో మధుసూదన్‌గౌడ్ మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో హ్యూమన్‌రైట్స్‌ను పటిష్టపరిచేందుకు బాధ్యతగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ పదవి రావడానికి సహకరించిన రాజాబరిగా, అయ్యప్ప అరుణాచలం, శ్రీలత, ధనలక్ష్మి, రవీందర్, వెంకట్‌రెడ్డి, సరితగౌడ్, కరుణాశ్రీకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఉరత్త చింతవ చెన్నై మాసపత్రిక ..

తమిళ కవి సమ్మేళనంలో పాల్గొన్న వక్తలు

రవీంద్రభారతి, జనవరి13 : తెలంగాణ ప్రభుత్వం భాషాసాంస్కృతిక శాఖ భారతీయ ఉత్సవం, భారతీయర్ ప్రత్యేక సంచిక నామ్ ఉరత్త చింతవ, హైదరాబాద్ ఉరత్త చింతవ, చెన్నై ప్రసిద్ధ మాసపత్రికలు ఆవిష్కరణ కార్యక్రమం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉదయమ్ రామ్, చిత్ర దర్శకుడు రాసి అపగప్పన్, కవి దయాళన్, ఏపీ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎస్.చెల్లప్ప, హైదరాబాద్ తమిళ సంఘం అధ్యక్షుడు సాయికాంత్, శైవ సిద్ధాంత ఆచార్యులు ముత్తుస్వామిలు విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి ఉరత్త చింతవ మాసపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. ఉరత్త చింతవ మాసపత్రికను ఆవిష్కరించడం ఎంతో అభినందనీయమని అన్నారు. తమిళ సంప్రదాయాలను , ఆచారాలను, కల్చర్‌ను ఎక్కడ ఉన్నా పాటిస్తామని చెప్పారు. అనంతరం పలువురు తమిళ కవులు కవి సమ్మేళనం , ఉపన్యాసాలు కవి రామతిలగం, సెక్రటరి శ్రీ రాజు, లౌడ్‌థాట్ హైదరాబాద్ ప్రెసిడెంట్‌లు కవిసమ్మేళనం నిర్వహించి వీక్షకులను మంత్రముగ్ధులను చేశారు.

విప్లవాత్మక మార్పులు మేధావులతోనే సాధ్యం

మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, పాల్గొన్న గుజ్జ కృష్ణ, సత్యం, లెక్చరర్లు, ఉద్యోగులు

కాచిగూడ, జనవరి 13: ప్రపంచంలో జరిగిన విప్లవాత్మకమైన మార్పులు మేధావులతోనే సాధ్యమైందని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. బీసీ జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కాముని సుదర్శన్ ఆధ్వర్యంలో సోమవారం కాచిగూడ అభినందన్ హోటల్‌లో రాష్ట్ర స్థాయి బీసీ లెక్చరర్స్ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీసీ ఉద్యమం అత్యంత బలంగా ఉందని, రాను న్న కాలం బీసీల రాజ్యమేనని వెల్లడించారు. బీసీ మేధావులు బలమైన ఉద్యమం చేపడితే పాలకులు దిగివచ్చి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని పేర్కొన్నారు. బీసీలకు భిక్షం వద్దు, రాజ్యంగబద్ధంగా రావాల్సిన హక్కులను కల్పించాలని, గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీసీ నినాదం అత్యంత బలంగా ఉందని, అందుకు రాజ్యాంగాన్ని సవరించి, ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు పెట్టింది పేదరిక నిర్మూలన కోసం కాదని, రాజకీయ పార్టీల స్వార్థం కోసమేనని ఆరోపించారు. పేద కులాలకు గౌరవం అధికారం ద్వారానే సాధ్యమౌతుందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టులో 32 మంది జడ్జిలు ఉన్నా.. అందులో ఒక్క బీసీ కూడా లేడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీసీ జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, మామిడి విఠల్, చింతల శంకర్, డాక్టర్ మండలోజు నర్సింహస్వామి, బి.శేఖర్, బాబురావు, పరశురాం, సంతోష్, పృథ్వీ గౌడ్, నందగోపాల్, సుధాకర్, ఉదయ్, రఘుపతి, ఉద్యోగులు పాల్గొన్నారు.

అహమిక పుస్తకం ఆవిష్కరణ

అహమిక పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సాహితీవేత్తలు

తెలుగు యూనివర్సిటీ, జనవరి 13 : సిరికోన వాట్సన్లి(వాట్సాప్)లో ధారావాహికంగా వచ్చిన గల్పికలను అహమిక పేరుతో సంపుటిగా ప్రచురించిన పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం షేక్‌పేటలోని అపర్ణ ఒన్ క్లబ్‌హౌస్‌లో సోమవారం ప్రవాసాంధ్రులు పాలనంది అరవిందరావు నిర్వహణలో జరిగింది. సిరికోన సాహితీ అకాడమీ అధ్యక్షుడు, ద్రవిడ విశ్వవిద్యాలయం పూర్వ కులపతి ఆచార్య గంగిశెట్టి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తిరుపతి వేదిక్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. అహమిక పుస్తకంలోని గల్పికలు పాఠకులకు చక్కగా అర్థమయ్యేరీతిలో ఉన్నాయని శ్లాఘించారు. ప్రఖ్యాత రచయిత కొడవగంటి కుటుంబరావు ప్రవేశపెట్టిన గల్పికలు అనే అతి చిన్న కథా స్వరూపం ప్రక్రియను గంగిశెట్టి లక్ష్మీనారాయణ పునరుద్ధరించడం, సిరికోన సభ్యులు భాగస్వామ్యం కావడంతో పాటు అరవిందరావు రాసిన అహమికను పుస్తక రూపంలోకి తీసుకురావడం హర్షించదగిన విషయమని నిర్వాహకురాలు అత్తలూరి విజయలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు డాక్టర్ కోడూరి ప్రభాకర్‌రెడ్డి, నల్లాన్ చక్రవర్తి, వాసిలి వసంతకుమార్, కాసాల సర్వమంగళ గౌరి, హైమా భార్గవ్ పాల్గొని పుస్తకాన్ని సమీక్షించారు.

క్షత్రియ భవన్‌లో ముగ్గుల పోటీలు

ముగ్గుల పోటీల్లో భాగంగా ముగ్గులు వేస్తున్న మహిళలు

కాచిగూడ, జనవరి 13: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను రాబోయే తరాలకు అందించాలని తెలంగాణ భవాస్కార్ క్షత్రియ అధ్యక్షుడు ఉమేశ్ జైత్నే పిలుపునిచ్చారు. తెలంగాణ భవాస్కార్ క్షత్రియ మహిళా పరిషత్ ఆధ్వర్యంలో కాచిగూడలో సోమవారం ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో భవాస్కార్ క్షత్రియ మహిళా పరిషత్ మహిళలు పాల్గొని తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా రంగు రంగుల ముగ్గులు వేసి ప్రతిభను చాటుకున్నారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళ అధ్యక్షురాలు విజయలక్ష్మి సుత్రావె, సంగీతాపటాలే, కిషన్‌రావగడాలే, వసంతా బగాడే, అరుణ్‌జ్యోతి, సాయిరాం, స్వర్ణ, కవిత, రంజనా, భార్గవి, శ్వేత, అనిత, ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

నాంపల్లి నియోజకవర్గం అహ్మద్‌నగర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు బాబూరావు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంట్లో చికిత్స పొందుతున్నారు. దీనిపై సమాచారం అందుకున్న నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి సీహెచ్. ఆనంద్‌కుమార్ గౌడ్, కోఆర్డినేటర్ ప్రదీప్ అగర్వాల్ సోమవారం బాబూరావును పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

– మెహిదీపట్నం, జనవరి 13

మాజీ ఎంపీ మందా జగన్నాథంకు నివాళి

నాగర్‌కర్నూల్ మాజీ పార్లమెంట్ సభ్యుడు మందా జగన్నాథం అకాలమరణం చెందిన సందర్భంగా సోమవారం ఆయన పార్థివ దేహానికి జాతీయ ఓబీసీ సెంట్రల్ కమిటీ చైర్‌పర్సన్ ఎం.భాగ్యలక్ష్మి, ఓబీసీ సెంట్రల్ కమిటీ తెలంగాణ అధ్యక్షుడు వి. దానకర్ణాచారి నివాళులర్పించారు.

– కాచిగూడ, జనవరి 13

భర్తతో గొడవపడి మహిళ అదృశ్యం

అదృశ్యమైన గృహిణి అఫ్సరాబేగం

కాచిగూడ, జనవరి 13: భర్త గొడవపడి కూతురును తీసుకొని ఇంట్లోంచి మహిళ అదృశ్యమైన ఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై హెచ్.నరేశ్ తెలిపిన ప్రకారం.. గోల్నాకలోని ఇందిరానగర్‌కు చెందిన షేక్ మహమూద్ భార్య అఫ్సరాబేగం(25) ఈ నెల 11వ తేదీన గొడవపడి ఇంట్లోంచి కూతురును తీసుకొని వెళ్లపోయింది. ఇప్పటికీ తిరిగి రాకపోవడంతో భర్త, కుటుంబ సభ్యులు సోమవారం కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇంట్లోంచి అఫ్సరాబేగం వెళ్లే సమయంలో నలుపు రంగు బుర్కా ధరించి, ఎత్తు 5.1 ఉన్నట్లు తెలిపారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేశ్ తెలిపారు.

జాగరణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం

అబిడ్స్, జనవరి 13 : ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా శివ మహా జాగరణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని సమితి అధ్యక్షుడుగా మరోసారి నియమితులైన మాడిశెట్టి సదానందంగుప్తా అన్నారు. సోమవారం రహీంపురాలో శ్రీ మహా శివరాత్రి జాగరణ సేవా సమితి సమావేశం నిర్వహించగా మాడిశెట్టి సదానందం గుప్తా మాట్లాడుతూ.. 13వ వార్షికోత్సవం ఫిబ్రవరి 26వ తేదీ శివరాత్రి రోజున భారీ ఎత్తున రహీంపురా సత్తెన్నగల్లి శ్రీ శంకర్‌జీ హనుమాన్‌జీ కల్యాణ మండపంలో జరుగుతుందన్నారు. సమితి ప్రధాన కార్యదర్శి ఎస్. రాజన్ కుమార్, కోశాధికారి దీపావలె, రాజేందర్ సింగ్, పి. రంజిత్ కుమార్, డి. లక్ష్మీనారాయణ వర్మ, వి. మల్లేశ్ యాదవ్, సచిన్‌రాజ్‌సింగ్, జంగం పాండు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం విజయంతంగా పూర్తి చేశాం

సమావేశంలో మాట్లాడుతున్న భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి జగదీశ్‌గుప్తా, కె. రాజు తదితరులు

అబిడ్స్, జనవరి 13 : భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి అనుబంధ సంస్థ హెల్ప్ ఏ నీడ్ ద్వారా 41 రోజుల పాటు రోజుకు 300 మందికి పైగా అయ్యప్ప భక్తులకు అన్నదానం విజయవంతంగా పూర్తి చేసినట్లు బాస్ అన్నదానం సబ్ కమిటీ ప్రతినిధులు ఎన్. జగదీశ్, ఎ. రాజు, ఎం. శ్రీనివాస్, నర్సింగ్ అన్నారు. సోమవారం ఉస్మాన్‌గంజ్‌లోని భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి ప్రధాన కార్యాలయంలో వారు మాట్లాడుతూ నవంబర్ 25వ తేదీన ప్రారంభించిన అన్న ప్రసాద పంపిణీ దాతల సహకారంతో బాస్ అధ్యక్షుడు క్యాతం రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి రాకేశ్, కోశాధికారి సీఏ అనిల్ నాయర్, కె.రాజేశ్వర్‌రావుల సంపూర్ణ మద్దతుతో విజయవంతంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో విజయేందర్ రెడ్డి, నర్సింగ్, నరేశ్ పటేల్, కృష్ణ, వై. అశోక్ కుమార్, ఎం. శ్రీనివాస్, నర్సింగ్, కె. హరికృష్ణ పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం

కురుమ సంఘం భవనంలో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలలో విజేత కలికె శ్రేయకు మెమెంటో అందజేస్తున్న ఎమ్మెల్సీ, రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు యెగ్గె మల్లేశం

అబిడ్స్, జనవరి 13 : తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం, జంట నగరాల కురుమ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ముస్లింజంగ్ వంతెన వద్ద గల సంఘం భవనంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. మహిళా అధ్యక్షురాలు తమగొండ బాలమణి, కార్యదర్శి ఆర్. సుగుణ, నగర అధ్యక్షురాలు మిరియాల విజయలతల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో పెద్ద సంఖ్యలో కురుమ మహిళలు పాల్గొని ఆకట్టుకునే విధంగా ముగ్గులను వేశారు. ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా యెగ్గె లక్ష్మి, స్వరూప, నర్స దీపికలు వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ, రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు యెగ్గె మల్లేషం హాజరై ముగ్గుల పోటీలో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బండారు నారాయణ, కొలుపుల నరసింహ, కట్ట మలేశం, కొండల్ రాజు, శ్యామల, కోటి సునీత, టి. మాధవి, దయానంద్, శ్రీకాంత్, చిట్టెం శైలేందర్ పాల్గొన్నారు.

నుమాయిష్‌లో సందర్శకుల సందడి

నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో కొనసాగుతున్న నుమాయిష్‌కు మూడు రోజులుగా సందర్శకుల తాకిడి పెరుగుతోంది. వరుసగా సెలవులు రావడంతో సందర్శకులు భారీగా తరలి వస్తున్నారు. ఆదివారం దాదాపు 70 వేల మంది వరకు సందర్శించగా సోమవారం కూడా అదే స్థాయిలో సందర్శకులు తరలి వచ్చినట్టు బుకింగ్ కన్వీనర్ వనం సత్యేందర్ తెలిపారు. ఈ సందర్భంగా స్టాళ్లలో కొనుగోళ్లు పెరిగినట్లు తెలిపారు.

– అబిడ్స్, జనవరి 13

ట్రాఫిక్ నిబంధలనపై అవగాహన

ప్రమాదాల నివారణకు ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమనిబంధనలను పాటించాలని లంగర్‌హౌస్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య అన్నారు. సోమవారం మెహిదీపట్నం రేతిబౌలి చౌరస్తాలో లంగర్‌హౌస్ ట్రాఫిక్ పోలీసులు రోడ్డు భద్రతా మాసోత్సవంలో భాగంగా ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య పలు విషయాలను ఆటో వాలాలకు వివరించారు.

– మెహిదీపట్నం, జనవరి 13

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ అన్నారు. సోమవారం కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి అక్బరుద్దీన్‌ను కలిసి వివరించారు.

– మెహిదీపట్నం, జనవరి 13

జ్యోతిష్యుడు శివప్రసాద్‌శర్మకు డాక్టరేట్

కాచిగూడ, జనవరి 13: జ్యోతిష్యన్ని క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, 20 ఏండ్లుగా ప్రజలకు జ్యోతిష్యంపై విశేష కృషి చేసిన ప్రముఖ జ్యోతిష్యుడు ఎం.శివప్రసాద్ శర్మకు గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ అరుదైన డాక్టరేట్ ప్రకటించింది. సోమవారం కాచిగూడలో శివప్రసాద్‌శర్మ మాట్లాడుతూ జ్యోతిష్యం అంటే మూఢనమ్మకం కాదని, మన తలరాతలు మార్చగల విద్య అని సమాజానికి తెలియజేసేలా మరింతగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT : CHEVELLA

O.S.No.519 OF 2023

Between:
Kavali Shirisha ...Plaintiff
And
Kavali Yadamma & others ...Defendants

To
Rungalla Bala Divya D/o.R.Balraj
Aged about 33 years, Occ: Housewife
R/o.H.No.10-3-712/177/3RT,
Humayun Nagar, Vijaya Nagar Colony,
Hyderabad, T.S.500057.

Please take notice that the Plaintiff has filed the suit for Partition and Separate Possession against defendants in respect of suit schedule property. The summons was sent you several times but you have deliberately avoided to receive the same. As such, the Hon'ble Court directed to publish the notice through paper notification and ordered for substitute service of notice against you.
Therefore you are hereby directed to appear before the Hon'ble Junior Civil Judge, Ranga Reddy District at Chevella at 10.30 AM on 27-01-2025 either in person or through an advocate, failing which the matter will be decided as per law in your absence.

(By the Order of the Court)

Sd/- G.Rama Rao, V.Raju Goud
Advocates,
Off: 16-2-705/39/1, Professor's Colony,
Malakpet, Hyderabad